# వేకువ సమయం




సంపుటి: 14 సంచిక: 136

VEKUVA SAMAYAM TELUGU DAILY

⋆ Mahabubnagar ⋆ Hyderabad ⋆ Miryalaguda & Rangareddy | సంపాదకులు : కె.భాస్కర్‌రావు | రూ.2.00/- పేజీలు 8 | తేది: ఆదివారం 07 జూన్ 2026





**సమయం ప్రతినిధి:** కోరుకున్న శాఖను ఇవ్వలేదంటూ మంత్రి పదవికి సీనియర్ నేత రామలింగా రెడ్డి రాజీనామా చేయడంతో ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్వయంగా రంగంలోకి దిగారు. అసంతృప్తి నేతతో చర్చలు జరిపారు. అనంతరం సమస్య పరిష్కారమైనట్టు మీడియాకు వెల్లడించారు. జయనగర్‌లోని ఒక ప్రైవేటు హోటల్‌లో శుక్రవారం రాత్రి రామలింగారెడ్డితో డీకే చర్చలు జరిపారు. కాంగ్రెస్ సీనియర్ మంత్రులు, రెడ్డి సన్నిహితులు సైతం ఈ సమావేశంలో పాల్గొన్నారు. 'ఇది కుటుంబ వ్యవహారం. కలిసి కూర్చుకుని మాట్లాడుకున్నాం. సమస్య సద్దుమణిగింది. ఆయన తనకున్న ఇబ్బంది ఏమిటో చెప్పారు. సమాచార లోపం వల్లే ఇలాంటివి ఒక్కోసారి జరుగుతుంటాయి. వాటిని మేము పరిష్కరించుకుంటాం. అంతా సజావుగానే ఉంది. మేము సీనియర్లందరికీ అవకాశాలు కల్పిస్తాం. అన్ని వ్యవహారాలు చక్కబెడతాం' అని డీకే తెలిపారు. 1980 నుంచి తామిద్దరం మంచి మిత్రులమనీ, ప్రస్తుతం తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ గతంలో తాము మంత్రులమని, కలిసి పనిచేశామని చెప్పారు.




**సమయం ప్రతినిధి:** బీజేపీ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన కొత్త రాజకీయ కార్యాచరణను ప్రకటించిన తమిళనాడు నేత, మాజీ ఐపీఎస్ అన్నామలైకి ప్రజల నుంచి ఊహించని మద్దతు వస్తోంది. వియ్ ది పీపుల్ పేరిట ఆయన ప్రారంభించిన రాజకీయ ఉద్యమానికి లక్షల మంది జైకొడుతున్నారు. వియ్ ది పీపుల్‌ను ప్రారంభించిన ఒక్క రోజులోనే కొత్తగా 14 లక్షల మంది వాలంటీర్లుగా తమ పేర్లను రిజిస్టర్ చేసుకున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగడమే తన లక్ష్యమని అన్నామలై ఇప్పటికే స్పష్టం చేశారు. సామాన్యుల ప్రయోజనాలే కేంద్రంగా రాజకీయాలు ఉండాలని చెప్పారు. అసలైన మార్పునకు దారితీసే రాజకీయాల అవసరం ఉందని అన్నారు. భవిష్యత్తు తరాలకు గట్టి పునాదులు వేసేందుకు తాను ప్రయత్నిస్తున్నానని చెప్పారు. వ్యక్తి పూజకు, కుటుంబరాజకీయాలకు తావులేదని చెప్పారు. తన ఉద్యమానికి వాలంటీర్లే జీవనాడి అని అన్నారు. కొత్త తరం నాయకులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు, క్షేత్రస్థాయిలో అసలైన మార్పు కోసం వాలంటీర్లు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు.




**సమయం ప్రతినిధి:** కేరళంలోని వయనాడ్ జిల్లాలో ఒక పాఠశాలకు చెందిన సుమారు 150 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. కొద్ది రోజులుగా జ్వరం, వాంతులు బారిన పడటంతో 38 మందిని సుల్తాన్ బత్తేరి తాలూక్ ఆసుపత్రిలో చేర్చారు. దీంతో అప్రమత్తమైన ఆరోగ్య శాఖ అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. మార్ బాసిలియోస్ ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ స్కూలులో చదువుతున్న విద్ష?ర్థుల్లో గత మూడు రోజులుగా జ్వరం, వాంతులు వంటి లక్షణాలు కనపిస్తున్నాయని, వ్యాధికి కచ్చితమైన కారణం ఇంకా తెలియలేదని అధికారులు తెలిపారు. ఆసుపత్రిలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి వ్యాధి మరింత విస్తరించకుండా చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. కాగా, పెద్ద సంఖ్యలో విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో అధికారులు ముందస్తు చర్యగా పాఠశాలకు వారం రోజులు సెలవు ప్రకటించారు. దీనిపై జిల్లా వైద్య అధికారి మాట్లాడుతూ, విద్యార్థుల తల్లిదండ్రులు, చుట్టుపక్కల వారు ఆందోళన చెందవద్దని, పరిస్థితి అదుపులోనే ఉందని చెప్పారు. విద్యార్థుల్లో ఎక్కువ మంది చికిత్సకు స్పందిస్తున్నారని, పరిస్థితి నిలకడగానే ఉందన్నారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న డీకే అరుణ



**యాదాద్రి, (సమయం ప్రతినిధి):** బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ శనివారం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు వేదపండితులు, దేవస్థాన అధికారులు ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన డీకే అరుణ, వేదపండితుల ఆశీర్వాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆమెను శాలువాతో సన్మానించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా బీజేపీ అధ్యక్షుడు అశోక్ గౌడ్, సైదాబాద్ కార్పొరేటర్ రవీంద్ర రెడ్డి, ముంగి నవీన్ రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




**హైదరాబాద్,సమయం ప్రతినిధి:** భాగ్యనగరంలో ఈరోజు (శనివారం) సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం నుంచి ఉక్కపోతతో ఇబ్బందిపడ్డ నగరవాసులకు భారీ వర్షం ఉపశమనం కలిగించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడగా, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఐటీ కారిడార్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అలాగే ఖైరతాబాద్, కోఠి, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్ ప్రాంతాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షపాతం నమోదైంది. ఉప్పల్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, నిజాంపేట, శంషాబాద్, రాజేంద్రనగర్, గోల్కొండ ప్రాంతాల్లో కూడా వర్షం కురవడంతో నగరమంతా తడిసిముద్దైంది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. రహదారులపై వాహనాలు నెమ్మదిగా కదిలాయి. ముఖ్యంగా ఐటీ కారిడార్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, పంజాగుట్ట, బంజారాహిల్స్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లే సమయంలో వర్షం పడటంతో ఉద్యోగులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో ద్విచక్ర వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు వాహనదారులు అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని సూచించారు. ఇక వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం.. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో మరికొన్ని గంటల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది.







# సంపాదకీయం

## 'సర్' న్యాయా న్యాయాలు నిగ్గుదేలేనా?

భారత సర్వోన్నత న్యాయస్థానం (సుప్రీంకోర్ట్ ఆఫ్ ఇండియా) రాజ్యాంగ న్యాయస్థానం. అదే తుది అప్పిల్లేట్ కోర్టు కూడా. కొన్ని వ్యవహారాలలో దానికి సంపూర్ణ విచారణాధికారాలు ఉన్నాయి. దేశంలోని అన్ని న్యాయస్థానాలపైన పర్యవేక్షణాధికారాలు ఉన్నాయి. స్వంత తీర్పులను సమీక్షించే, తోసిపుచ్చే అధికారాలూ ఈ సర్వోన్నత న్యాయస్థానానికి ఉన్నవి. ప్రజలను కలవరపరుస్తున్న అంశాలలో దేనినైనా తనంతటతాను విచారణకు స్వీకరించే అధికారం దానికి ఉన్నది. ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని లేదా ఒక కమిషన్‌ను నియమించగలదు. ఏదైనా కేసు విచారణలో భాగంగా ఒక అంశంపై దర్యాప్తును పోలీస్ ఏజెన్సీకి అప్పగించవచ్చు. పౌర, వాణిజ్య వివాదాల పరిష్కార బాధ్యతను ఒక మధ్యవర్తికి నివేదించవచ్చు. ఒక కేసు విచారణను ఒక హైకోర్టు పరిధి నుంచి మరో హైకోర్టు పరిధిలోకి మార్చవచ్చు. కోర్టు ధిక్కారానికి పాల్పడిన వ్యక్తిని శిక్షించే అధికారం దానికి ఉన్నది. భారత రాజ్యాంగంపై సుప్రీంకోర్టు అభిప్రాయమే తుదిమాట. 'న్యాయాన్ని సంపూర్ణంగా చేసేందుకు' ఎటువంటి ఆదేశాన్ని అయినా జారీ చేసే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన న్యాయస్థానం భారతదేశ సుప్రీంకోర్టే అని ప్రతీతి. సుప్రీంకోర్టుకు ఉన్న విస్తృత అధికారాలలో ఒకదాన్ని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. రాజ్యాంగానికి సంరక్షకుడిగా ఉండడమే అది. స్టేట్ ఆఫ్ మద్రాస్ వర్సెస్ వీజీరో కేసులో రాజ్యాంగ సంరక్షణ తన విధ్యుక్త ధర్మమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగ ఉల్లంఘనలు జరగకుండా నిశితంగా గమనిస్తుంటానని దాని సారాంశం. ఇప్పుడు, ఎన్నికల గురించి రాజ్యాంగం ఏమి చెప్పిందో చూద్దాం. ఓటర్ జాబితాలను రూపొందించడం, సవరించడం, ఆ ప్రక్రియను పర్యవేక్షించడం, పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు సవ్యంగా సక్రమంగా నిర్వహించడం మొదలైనవన్నీ ఎన్నికల సంఘం విధులు అని అధికరణ 324 పేర్కొంది. వయోజన ఓటుహక్కు ప్రాతిపదికన పార్లమెంటు దిగువసభ (లోక్‌సభ), రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు నిర్వహించాలని అధికరణ 326 ఎన్నికల సంఘాన్ని నిర్దేశించింది. 'ప్రతి పౌరునికి ఓటు హక్కు ఒక రాజ్యాంగ హక్కు' అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. భారతదేశంలో 18 సంవత్సరాల వయసు వచ్చిన ప్రతి వయోజనుడిని ఓటరుగా నమోదు చేసే ఎన్నికల సంఘం ప్రక్రియ ఒక రాజ్యాంగ బాధ్యత. ప్రతి వయోజనుడి పేరు ఓటర్ జాబితాలో విధిగా ఉండాలి. ఒక వ్యక్తి ఓటర్ అయ్యేందుకు పౌరసత్వం, నివాసం మొదలైన అర్హతలను కూడా రాజ్యాంగం, పౌరసత్వ చట్టం–1955, ప్రజాప్రాతినిధ్య చట్టం–1950 నిర్దేశించాయి. చట్టం ప్రకారం అ అర్హతలు ఉన్న వయోజనుడే ఓటరుగా నమోదవుతాడు. సార్వత్రిక వయోజన ఓటుహక్కు మన ప్రజాస్వామ్యానికి మౌలిక ప్రాతిపదిక. ఇది, 18 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయసున్న ప్రతి అర్హత గల పౌరుడికి ఓటుహక్కు కల్పిస్తుంది. ప్రతి వయోజనుడిని ఓటరుగా నమోదు చేయడమే నియమం. ఓటర్ల జాబితా నుంచి ఏ ఒక్కరినైనా మినహాయించాలంటే అందుకు కచ్చితంగా, రాజ్యాంగబద్ధమైన ప్రమాణాలను పాటించవలసి ఉంటుంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే, ఈ మినహాయింపు ఒక అసాధారణ చర్య. ఈ మినహాయింపునకు చట్టం నిర్దేశించిన పద్ధతులను విధిగా పాటించాలి. ఎవరినైనా ఓటర్ జాబితా నుంచి తొలగించే నిర్ణయం తీసుకుంటే అందుకు కారణాలు ఏమిటో లిఖిత పూర్వకంగా స్పష్టం చేయాలి. ఆ నిర్ణయం న్యాయసమీక్షలో నెగ్గవలసి ఉంటుంది. అప్పుడు మాత్రమే ఆ మినహాయింపు న్యాయబద్ధమైనది అవుతుంది.

బిహార్ 'సర్' కేసులో మే 27న వెలువరించిన తీర్పులో సుప్రీంకోర్టు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది: ఓటర్ జాబితాల సవరణకు 2003 నాటి జాబితాలను ఎన్నికల సంఘం ప్రాతిపదికగా తీసుకుంది. 2003 ఓటర్ జాబితాలలో లేని వారు ఓటరుగా తన అర్హతను నిరూపించుకునేందుకు ఈసీ నిర్దేశించిన ధ్రువీకరణ పత్రాలలో ఏదైనా ఒకటికానీ అంతకంటే ఎక్కువ గానీ సమర్పించవలసి ఉన్నది. ఓటర్ జాబితాలలో పేర్లు ఉన్న వ్యక్తులకు పౌరసత్వం ఉన్నట్టుగా భావించి తీరాలని ఇందర్‌జిత్ బారువా (1985), లాల్‌బాబు హుస్సేన్ (1995) కేసుల తీర్పుల్లో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఓటరుగా నమోదుకు సమర్పించిన డాక్యుమెంట్లను పరిశీలించి ఏ వ్యక్తి అర్హత అయినా సందేహాస్పదంగా ఉన్నప్పుడు ప్రతిపాదిత ఓటర్ల జాబితా నుంచి అతడి పేరు తొలగింపునకు కారణాలను పేర్కొంటూ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ లేదా అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఒక షోకాజ్ నోటీసు జారీ చేస్తాడు. ఆ నోటీసుకు సదరు వ్యక్తి ఇచ్చిన వివరణల ఆధారంగా ఈఆర్ఓ నిర్ణయం తీసుకుంటాడు. ఆ నిర్ణయం తనకు ప్రతికూలంగా ఉన్న పక్షంలో ప్రజాప్రాతినిధ్య చట్టం–1969 లోని సెక్షన్ 24 (ఎ) కింద జిల్లా మెజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. అదే చట్టంలోని సెక్షన్ 24 (బి) కింద రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారికి రెండో అప్పీల్ చేసుకోవచ్చు. ఓటర్ జాబితాలను రూపొందించడంలోను లేదా సవరించడంలోను అతడి పౌరసత్వాన్ని పరిమితస్థాయిలో పరీక్షించే అధికారం ఎన్నికల సంఘానికి ఉంది. అయితే ఈ మొత్తం ప్రక్రియ న్యాయసమీక్షకు అనుగుణంగా ఉండాలని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేసింది. బిహార్‌లో ఇటీవలి 'సర్' ప్రక్రియ ద్వారా 2003 నాటి ఓటర్ల జాబితా నుంచి 47 లక్షల పేర్లను తొలగించారని ఆ తీర్పు పేర్కొంది. అంటే, బిహార్‌లో ప్రతి 100మంది వయోజనులలో ఆరుగురు ఓటర్లు తుది జాబితాల నుంచి మినహాయించబడ్డారు. బిహార్ 'సర్' కేసులో సుప్రీంకోర్టు తీర్పు వెలువడకముందే పశ్చిమ బెంగాల్‌లో ఈ సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తిచేశారు. లక్షలాది ఓటర్ల పేర్లను జాబితాల నుంచి తీసివేశారు. గగ్గోలు పుట్టడంతో సంబంధిత ఫిర్యాదులపై న్యాయసమీక్ష నిర్వహించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. పశ్చిమ బెంగాల్ 'సర్' ప్రక్రియపై అధికారిక గణాంకాల ప్రకారం మొదటి దశ పోలింగ్‌కు సంబంధించిన ఓటర్ జాబితాల నుంచి మరణం, నకిలీ నమోదు, నివాస ప్రదేశాల మార్పు, తదితర కారణాలతో మినహాయింపబడిన మొత్తం ఓటర్ల సంఖ్య 63.66 లక్షలు. 'తార్కిక వైరుధ్యాలు' ప్రాతిపదికన మరో 27.16 లక్షల ఓటర్ల పేర్లను తొలగించారు. మొత్తం తొలగింపులు 90.83 లక్షలు. తమ పేర్ల తొలగింపుపై తాత్కాలిక న్యాయాధికారులకు దాదాపు 25 లక్షల మంది అప్పీల్ చేశారు. మే 14, 2026 వరకు విచారణ జరిపి పరిష్కరించిన అప్పీళ్ల సంఖ్య 6,581; అప్పీళ్లను అంగీకరించి ఓటర్ జాబితాలలో తిరిగి చేర్చబడిన వారి సంఖ్య 4,043. అంటే, అప్పీళ్ల సక్సెస్ రేటు 61.43 శాతం.

## లోక్ అదాలత్ సత్వర న్యాయంతో వివాదాలకు శాశ్వత ముగింపు

### ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జిలికళార్చన

- న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే లోక్ అదాలత్
- కక్షలు కాదు కలిసికట్టుగా ముందుకు సాగే సామరస్యానికి లోక్ అదాలత్ వేదిక
- పోలీసు-న్యాయస్థానాల సమన్వయంతో ప్రతి కేసుకు సామరస్య పరిష్కారం
- ప్రజలకు తక్కువ ఖర్చుతో వేగవంతమైన న్యాయం అందించడమే లక్ష్యం
- జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ విజయవంతానికి ప్రత్యేక కార్యాచరణ



(సమయం ప్రతినిధి వనపర్తి) : వివాదాలు కొనసాగాలంటే జీవితకాలం పడుతుంది కానీ పరస్పర అవగాహనతో రాజీకి సిద్ధమైతే క్షణాల్లో పరిష్కారం లభిస్తుంది. ప్రజలకు సత్వర, సులభ, న్యాయం అందించడమే జాతీయ మెగా లోక్ అదాలత్ లక్ష్యమని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీమతి కళార్చన అన్నారు. ప్రజలకు సత్వర, సులభ, న్యాయంఅందించడంలో జాతీయ మెగా లోక్ అదాలత్ కీలక పాత్ర పోషిస్తోందని ఆమె తెలిపారు. శనివారం రోజు వనపర్తి జిల్లా న్యాయస్థానంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీసు అధికారులు, కోర్టు సిబ్బందితో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీమతి కళార్చన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళార్చన మాట్లాడుతూ.. జూన్–20వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. రాజీ పడదగిన కేసులను గుర్తించి కక్షిదారులకు లోక్ అదాలత్ ప్రయోజనాలను వివరించి, పరస్పర అవగాహనతో కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ప్రజలకు న్యాయం త్వరగా అందాలంటే లోక్ అదాలత్‌లను విస్తృతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. కోర్టుల్లో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించడం ద్వారా కక్షిదారులకు మానసిక ప్రశాంతత లభించడంతో పాటు సమయం, ధనం, శ్రమ కూడా ఆదా అవుతాయని వివరించారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, రోడ్డు ప్రమాద పరిహార కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, టౌన్ న్యూసెన్స్ తదితర కేసులను రాజీ మార్గంలో పరిష్కరించడం ద్వారా ప్రజల్లో న్యాయవ్యవస్థపై విశ్వాసం మరింత బలోపేతం అవుతుందని ఆమె అన్నారు. పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రతి కక్షిదారునికి లోక్ అదాలత్ ద్వారా లభించే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. రాజీ ద్వారా పరిష్కారం సాధ్యమయ్యే ప్రతి కేసును జాతీయ మెగా లోక్ అదాలత్‌కు తరలించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. లోక్ అదాలత్‌లు కేవలం కేసుల పరిష్కార వేదికలు మాత్రమే కాకుండా, సమాజంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొల్పే ప్రజా న్యాయ వేదికలని ఆమె పేర్కొన్నారు. కోర్టుల చుట్టూ తిరుగుతూ న్యాయం కోసం ఎదురుచూసే సామాన్య ప్రజలకు ఇది ఒక గొప్ప అవకాశమని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాజీ అనేది ఓటమి కాదు పరస్పర గౌరవం, అవగాహనతో సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనే గొప్ప విజయమని కళార్చన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు కవిత, కార్తీక్ రెడ్డి, శ్రీలత, అశ్విని, వనపర్తి డీఎస్పీ గిరిబాబు, వనపర్తి సీఐ సుగంధరత్నం, ఆత్మకూరు సీఐ, శివకుమార్, జిల్లాలోని ఎస్సైలు, కోర్టు కానిస్టేబుళ్లు సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కోట్ల జతిన్ మృతి అత్యంత బాధాకరం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ, మల్లేపల్లి, (సమయం ప్రతినిధి) : కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోట్ల జగదీశ్ కుమారుడు కోట్ల జతిన్ (13) గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వచ్చి చిన్నారి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్. మాట్లాడుతూ. చతిన్ మృతి అత్యంత బాధాకరణమని వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి , నల్లగొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి , మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్ , మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు. ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్కిచర్ల గ్రామసభలో పాల్గొన్న డీఈవో విజయకుమారిభట్టుపల్లి తండా తాత్కాలిక పాఠశాల పరిశీలన







భూత్పూర్, (సమయం ప్రతినిధి): విద్యార్థుల నమోదు పెంపే లక్ష్యంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి విజయకుమారి శనివారం భూత్పూర్ మండలంలోని వెల్కిచర్ల గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన విద్య గురించి తల్లిదండ్రులకు వివరించి ప్రతి బాలబాలిక ప్రభుత్వ పాఠశాలలో చేరేలా సహకరించాలని కోరారు. అనంతరం భట్టుపల్లి తండాలో ఏర్పాటు చేసిన తాత్కాలిక పాఠశాలను సందర్శించి అక్కడి విద్యా సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, బోధన నిర్వహణ, మౌలిక వసతులపై సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ సుధాకర్ రెడ్డి, ఎంఈవో ఉషారాణి, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## టెంట్ హౌస్ సామగ్రి మోసపూరితంగా అపహరణ - నిందితుడు అరెస్ట్, రూ.2.95 లక్షల విలువైన సామగ్రి రికవరీ



మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి): మహబూబ్‌నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా సమీపంలో ఉన్న శ్రీ విష్ణు టెంట్ హౌస్‌కు చెందిన వంట సామగ్రిని మోసపూరితంగా కిరాయికి తీసుకుని తిరిగి ఇవ్వకుండా అపహరించిన నిందితుడిని 2–టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి, రూ.2.95 లక్షల విలువైన సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. టెంట్ హౌస్ యజమాని ఎం. విశ్వనాథ్ ఫిర్యాదు మేరకు 2–టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం.149/2026 కింద కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ ఇజాజుద్దీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టి, నిందితుడు ఎం.డి. లబాసిత్ అలీ (38)ను శనివారం అదుపులోకి తీసుకుని విచారించింది. విచారణలో వివిధ టెంట్ హౌస్‌లు, సరఫరా సంస్థల వద్ద కార్యక్రమాలు ఉన్నాయని నమ్మబలికి వంట సామగ్రిని కిరాయికి తీసుకుని తిరిగి ఇవ్వకుండా తన ఇంట్లో దాచిపెట్టినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి ఇంటి సోదాల్లో 20 బొగనాలు, 4 లగాన్లు, 1 హాండను స్వాధీనం చేసుకోగా, వాటి విలువ సుమారు రూ.2,95,000గా గుర్తించారు. నిందితుడిపై గతంలో కూడా మోసం కేసులు నమోదైనట్లు విచారణలో తేలింది. క్రైమ్ నెం.147/2026, 148/2026, 149/2026, 151/2026 కేసులు అతనిపై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. విలువైన వస్తువులు, వాహనాలు లేదా ఇతర సామగ్రిని కిరాయికి ఇచ్చే ముందు సంబంధిత వ్యక్తుల పూర్తి వివరాలు, ఆధార్ కార్డు, గుర్తింపు పత్రాలు, మొబైల్ నంబర్లు తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని, మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

# బాలల గొంతుకకు బలమైన వేదికగా బాల పంచాయతీలు

## బాలల భద్రత, హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర - జిల్లా ఎస్పీ డి. జానకి








**మహమ్మదాబాద్, (సమయం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బాలల భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం మహమ్మదాబాద్ మండలం నంచర్ల గేట్‌లోని పల్లవి గార్డెన్‌లో బాల పంచాయతీ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ పోలీస్ విమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో, మై ఛాయస్ ఫౌండేషన్ మరియు యంగిస్తాన్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, భద్రత, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల అభివృద్ధికి బాల పంచాయతీలు సమర్థవంతమైన వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, సమస్యలను విశ్లేషించి పరిష్కరించే నైపుణ్యం, జట్టు భావన, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించడంలో బాల పంచాయతీలు కీలక పాత్ర పోషిస్తాయని ఆమె తెలిపారు. గ్రామాల్లోని బాలబాలికల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకునేలా బాల పంచాయతీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. బాలల భద్రత, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని బాల పంచాయతీ ప్రతినిధులకు సూచించారు. పిల్లలను గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం ద్వారా వారిలో నాయకత్వ సామర్థ్యాలు మరింత పెరుగుతాయని, భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి ఇది దోహదపడుతుందని అన్నారు. బాల పంచాయతీ సభ్యులు గుర్తించిన సమస్యలను అధికారులు సానుకూలంగా స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారి జరీనా, డిప్యూటీ డీఈఓ శ్రీనివాస్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, సీడబ్ల్యూసీ చైర్మన్ నయీముద్దీన్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్య, వుమెన్ సేఫ్టీ వింగ్ ఇన్‌స్పెక్టర్ సైదారావు, ఎంఆర్వో మల్లికార్జున, ఎంఈవో రాజు నాయక్, ఎంపీపీ నారాయణ, యంగిస్తాన్ ఫౌండేషన్ సభ్యురాలు జాగృతి, ఎన్‌జీవో ప్రతినిధి చిన్మయి థామస్, సర్పంచ్ రాంలాల్, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**సమయం ప్రతినిధి, జోగులాంబ గద్వాల జిల్లా :** రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగుల నింపాలనే సంకల్పంతో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గద్వాల నియోజకవర్గ మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు, ఎమ్మెల్యే చేతిల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు, మార్కెట్ చైర్మన్ నల్ల హనుమంతు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, వై శ్రీనివాసరెడ్డి, చక్రధర్ రెడ్డి, సర్పంచులు తుమ్ కృష్ణారెడ్డి, వినోద్, కే భగవంత్, ఉప సర్పంచ్ చాపల కండ్ల కర్రెన్న, నాయకులు పోలీస్ తిమ్మప్ప, మాజీ సర్పంచ్ ప్రతాప్,అడవి రావుల చెరువు కర్రెన్న, కుమ్మరి కిష్టన్న, తదితరులు పాల్గొన్నారు.

# 8న చేప ప్రసాదం పంపిణీ పై నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి



హైదరాబాద్ : ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ కి సంబంధించి ఏర్పాటు చేసిన భారీకేడ్ లను పరిశీలించారు..చేప ప్రసాదం పంపిణీ ఈసారి 8 వ తేదీ రాత్రి 9 గంటలకు ప్రారంభం అవుతుండడంతో వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రులు.. సూచనలు చేశారు. క్యూలైన్ లలో తొక్కిసలాట జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని శాంతి భద్రతలకి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు..విద్యుత్ సరఫరా లో ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు.వేసవి కాలం ఉక్కపోత గా ఉండడంతో క్యూ లైన్ లు ఉన్న ప్రాంతాల్లో ఫ్యాన్ కు , కూలర్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు..చేప ప్రసాదం పంపిణీ పూర్తయ్యే వరకు అన్ని విభాగాల అధికారులు వాట్సప్ గ్రూప్ ద్వారా పర్యవేక్షణ చేయాలని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో కంట్రోల్ రూమ్ ద్వారా మానిటరింగ్ చేయాలని ఆదేశించారు..నాంపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు..అంబులెన్స్ లు ఏర్పాటు చేయడంతో పాటు మెడికల్ క్యాంపు లు అవసరమైన మందులు సిద్ధం చేసుకోవాలని సూచించారు..క్యూలైన్ మద్యలో సిపిఆర్ బృందాలు ఏర్పాటు చేయాలన్నారు..సమాచారం అందించడానికి మైక్ లా ద్వారా క్లియర్ ఆడియో ఉండేలా చూసుకోవాలన్నారు..ఫైర్ ఇంజన్ వాహనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు..షి టీమ్స్ ఏర్పాటు చేయాలని పిక్ పాకెట్ జరగకుండా అప్రమత్తంగా ఉండేలా అనౌన్స్ చేస్తూ అవగాహన కల్పించాలన్నారు..సీసీ కెమరా ల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు..తాగు నీరు లో ఇబ్బందులు రావద్దని వచ్చిన భక్తులకు ప్రతి సంవత్సరం మాదిరి స్వచ్ఛంద సంస్థలుఆహారాన్ని ,అందించాలని తెలిపారు.. లిమంత్రి వాకిటి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మృగశిర కార్తి వాతావరణ మార్పులు తీసుకొస్తుంది.వేడి నుండి చల్లబడే కార్తి గా మృగశిర ను పిలుస్తారు.176 సంవత్సరాలుగా బత్తిని కుటుంబం చేప ప్రసాదం పంపిణీ చేస్తున్నారు.అన్ని విభాగాలతో ఇప్పటికే హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గసమీక్షా సమావేశం నిర్వహించారు.. లక్షా 35 వేల చేప పిల్లలు ఫిషరీస్ డిపార్ట్మెంట్ నుండి ఏర్పాటు చేశాం..ఈ కార్యక్రమాన్ని బత్తిన కుటుంబం అనవాయితీ గా చేస్తుంది..ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం అన్ని విభాగాలు సమన్వయం చేసుకోవాలని సూచించారు.8 వ తేదీ రాత్రి 9 గంటలకు చేప ప్రసాదం ప్రారంభం అవుతుంది 9 వ తేదీ కొనసాగుతుంది.చివరి వ్యక్తి వరకు చేప ప్రసాదం పంపిణీ చేయడం జరుగుతుంది..ప్రతి ఒక్కరికి ఈ ప్రసాదం అందించిన తరువాత నే ఇక్కడి నుండి వెళ్తాం..అన్ని డిపార్ట్మెంట్ లు నిబద్ధత తో పని చేయాలని ఉబ్బసానికి నమ్మకంతో ఈ మందు వేసుకుంటారు..ఆయాసానికి ఉబ్బసానికి ఇది మంచి వరప్రదాయని, ఈ కార్యక్రమం అయ్యే వరకు ఏ చిన్న అవసరం ఉన్నా మేమంతా ఇక్కడే అందుబాటులో ఉంటామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, షాట్ చైర్మన్ శివసేనారెడ్డి ,ఇతర అధికారులు..

# ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా చర్యలు

**ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షించాలి**
**కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అందుబాటులో ఉండాలి**
**రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంది,**
**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**





**సమయం నాగర్ కర్నూల్ ప్రతినిధి :** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడి కొనుగోలు ప్రక్రియపై వారి అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. రైతులు తమ పంటను సులభంగా విక్రయించుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. వరి తూకం, నాణ్యత పరీక్షలు, రికార్డుల నిర్వహణ, చెల్లింపుల ప్రక్రియను పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా రైతుల వద్ద నుంచి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ధాన్యం తడిచిందా? ఇంకా ఎంత ధాన్యం కాంటా వేయాలి? కల్లాల్లో ఇంకా ఎంత ధాన్యం ఉంది? అని ఆరా తీశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని సూచించారు. ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,...... రాష్ట్ర ప్రభుత్వం రైతులు, పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా, సత్వరంగా పూర్తి చేయాలని సూచించారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనుగోళ్లు పూర్తి చేయాలని, కేంద్ర నిర్వాహకులు, అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియాన్ని కలెక్టర్ పరిశీలించి, పార్కింగ్ తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్టేడియం వినియోగం, నిర్వహణ, అభివృద్ధి అవకాశాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు, ముఖ్యంగా యువతకు క్రీడా సదుపాయాలు మరింత మెరుగ్గా అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీఓ యాదగిరి, అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ మురళి, అచ్చంపేట తాహసిల్దార్ సైదులు సంబంధిత శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, వైద్య సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారు.

# పాలమూరు ప్రాజెక్టుపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు: మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి



## బీఆర్ఎస్ పాదయాత్ర ప్రకటనతోనే ప్రభుత్వంలో చలనం వచ్చింది

**మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి):** పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాదయాత్రను ప్రకటించిన తర్వాతే ముఖ్యమంత్రి, మంత్రులు ప్రాజెక్టు ప్రాంతాలను సందర్శించారని అన్నారు. రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం పనులను నిర్లక్ష్యం చేసిందని, ఇప్పుడు ఏడాదిలోగా నార్లాపూర్ నుంచి ఉద్దండాపూర్ వరకు పూర్తి చేస్తామని చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమేనని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టు కోసం 27 వేల ఎకరాల భూసేకరణ పూర్తి చేసిందని, కాలువల నిర్మాణానికి టెండర్లు కూడా పిలిచిందని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు కేసులు వేయించి ప్రాజెక్టు పనులకు అడ్డంకులు సృష్టించారని ఆరోపించారు. అయినప్పటికీ అన్ని అనుమతులు సాధించి ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేశామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో జిల్లాకు కేవలం 27 వేల ఎకరాలకే సాగునీరు అందేదని, బీఆర్ఎస్ హయాంలో ఆరున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించే స్థాయికి తీసుకువచ్చామని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలి ప్రాజెక్టు పాలమూరులోనే శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. ఉద్దండాపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి రూ.5,500 కోట్ల వ్యయంతో మూడు ప్యాకేజీలు మంజూరు చేసి, అందులో రూ.4 వేల కోట్లను విడుదల చేశామని చెప్పారు. రైతులకు అధిక పరిహారం అందించాలనే ఉద్దేశంతో పనులు కొంత ఆలస్యమయ్యాయని వివరించారు. 2019లో ప్రారంభమైన పనులకు కరోనా ప్రభావం కూడా పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లో కేవలం పరిహారం చెల్లింపులకే పరిమితమైందని, ప్రాజెక్టు పురోగతిలో చెప్పుకోదగ్గ పనులు చేయలేదని విమర్శించారు. జడ్చర్లలో నిర్వహించిన సీఎం సభలో జిల్లాకు కొత్తగా ఏమీ ప్రకటించలేదని, కేసీఆర్‌పై విమర్శలు చేయడానికే సభను ఉపయోగించుకున్నారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, అంజయ్య యాదవ్, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వాల్యా నాయక్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ డి. జానకి




## స్టేషన్ నిర్వహణ, పెండింగ్ కేసులపై సమీక్ష - ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచన

**సమయం ప్రతినిధి, మహబూబ్‌నగర్:** మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, సిబ్బంది పనితీరు, శాంతిభద్రతల పరిస్థితులను పరిశీలించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు సత్వర, పారదర్శక, నాణ్యమైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. మహిళలు, పిల్లల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, ప్రజలతో సత్సంబంధాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ గాంధీ నాయక్, ఎస్ఐ శేఖర్ రెడ్డి తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి వేగవంతం చేస్తాం




## వార్డు సభలో కౌన్సిలర్ శిరీష అనిల్ కుమార్

**షాద్‌నగర్, (సమయం ప్రతినిధి):** ప్రజల భాగస్వామ్యంతో పట్టణ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని షాద్‌నగర్ మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ సింగపాగ శిరీష అనిల్ కుమార్ అన్నారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోలీపూర్ 5వ వార్డులో శనివారం నిర్వహించిన వార్డు సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వార్డు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే వార్డు సభల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. స్థానిక అవసరాలు, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ ప్రజలకు మెరుగై న సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజల సహకారం, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మద్దతుతో పట్టణ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. వార్డు సభల ద్వారా ప్రజల అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సింగపాగ అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు గౌరవ రాజుల వెంకటేశ్వరరావు, చిపిరి శివరాములు యాదవ్, సింగపాగ జంగయ్య, సింగపాగ లక్ష్మయ్య, కృష్ణయ్య, బాబు నాయక్, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కోహెడకు తరలిన చిన్నచింతకుంట రైతాంగం



**(సమయం ప్రతినిధి దేవరకద్ర) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్–కోహెడ శంకుస్థాపన కార్యక్రమం మరియు అవగాహన సదస్సుకు మన చిన్నచింతకుంట మండల కేంద్రం మరియు పలు గ్రామాల రైతులు ఈరోజు భారీగా తరలివెళ్లారు.హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరగబోయే ఈ ప్రతిష్టాత్మక సభకు, మన మండల వ్యవసాయ అధికారి (AEO) రాజేష్ పర్యవేక్షణలో రైతులందరూ ప్రత్యేక వాహనాలలో తరలివెళ్లడం జరిగింది.అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ మెళకువలు తెలుసుకొని, మన ప్రాంత రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం కావడానికి ఈ సదస్సు ఎంతగానో దోహదపడుతుంది. రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మన వ్యవసాయ శాఖ అధికారులకు, సదస్సుకు తరలివెళ్లిన రైతు సోదరులకు అభినందనలు తెలిపారు.

## అయోమయంలో దరఖాస్తుదారులు...

(సమయం ప్రతినిధి ఆత్మకూర్) : మీసేవ నిర్వాహకులు కులము ఆదాయము స్థానికము వంటి ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తులను తాసిల్దార్ కార్యాలయానికి సమర్పించవద్దని మాకు పై అధికారుల నుంచి ఆదేశాలు రావడం జరిగిందని కాబట్టి ఎవరు కూడా స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను సమర్పించవద్దని తెలిపారు అయినప్పటికీ స్థానిక తహసిల్దార్ జే కే మోహన్ తప్పనిసరిగా మాకు ఎలాంటి ఆదేశాలు రాలేదు.. మేము ధ్రువీకరణ పత్రాలపై సంతకాలను చేయాల్సి ఉంటుంది కావున తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలను కార్యాలయానికి సమర్పించాలని తెలిపారు కాబట్టి దరఖాస్తుదారులు మీసేవ నిర్వాహకులు చెప్పిన విధంగా అనుసరించాలా... లేదా తాసిల్దార్ చెప్పిన విధానాన్ని అనుసరించాలా అని అయోమయంలో దరఖాస్తుదారులు ఉన్నారు కావున సంబంధిత జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరువ తీసుకొని ఇట్టి విషయాన్ని పై తగు నిర్ణయాన్ని తీసుకోవాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

## లింగారెడ్డిగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం - ఇద్దరు మైనర్ బాలురు మృతి

సమయం ప్రతినిధి, షాద్‌నగర్: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ శివారులోని లింగారెడ్డిగూడ గ్రామం సమీపంలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మైనర్ బాలురు మృతి చెందారు. బైక్‌పై ప్రయాణిస్తున్న బాలురు ప్రమాదంలో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, అత్యంత వేగంగా వెళ్తున్న బైక్ ముందుగా జేసీబీని ఢీకొని, అనంతరం ఎంఎస్ఎన్ బస్సును ఢీకొట్టింది. ప్రమాదం తీవ్రతకు బైక్ పూర్తిగా ధ్వంసమవగా, ఇద్దరు బాలురు అక్కడికక్కడే మృతి చెందారు.మృతుల వయస్సు సుమారు 16 సంవత్సరాలు ఉంటుందని స్థానికులు తెలిపారు. అయితే వారి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను గుర్తించేందుకు పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

# పట్టణ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి



**సమయం నాగర్‌కర్నూల్ ప్రతినిధి :** ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ శనివారం ఉదయం అచ్చంపేట పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని శానిటేషన్ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటగా పట్టణంలోని పలు వార్డుల్లో జరుగుతున్న శానిటేషన్ కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. రహదారుల పరిశుభ్రత, చెత్త సేకరణ, డ్రైనేజీల నిర్వహణ, పారిశుధ్య కార్మికుల పనితీరును పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడారు. పట్టణం పరిశుభ్రంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ పారిశుధ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో ఎక్కడా మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, డ్రైనేజ్ పనులను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం అచ్చంపేట పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణాల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధిదారులు త్వరగా ఇళ్లలోకి వెళ్లేలా పనులను వేగవంతంగా పనులను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణ నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సహాయం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని అన్నారు. తదనంతరం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్, ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రిలో నిల్వ ఉన్న మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, ఆసుపత్రి పరిశుభ్రత, మందుల వ్యాలిడిటీ తదితర అంశాలపై ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, పాముకాటు, కుక్కకాటుల మందులతో పాటు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. రోగులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సేవలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వైద్యులు తప్పనిసరిగా ఆసుపత్రులకు సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

# ముఖ్యమంత్రి పర్యటనతో జిల్లాకు ఒరిగిందేమీ లేదు

**(సమయం ప్రతినిధి మహబూబ్ నగర్) :** ముఖ్యమంత్రి రెండు రోజుల పర్యటనలో జిల్లాకు ఒరిగింది ఏమిలేదు.. ఏదైనా వరాలు కురిపిస్తారని ప్రజలు ఆశించారు. నిలిచిన పనులు పూర్తి చేసేందుకు నిధులు ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీ పై విమర్శలు చేసారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం నాడు జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు పర్యటన పై విమర్శనాస్త్రాలు సంధించారు..పాలమూరు ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తి చేస్తామో కూడా స్పష్టంగా మీటింగ్‌లో రేవంత్ రెడ్డి చెప్పలేదని జూరాల పరిధిలో చెక్ డ్యామ్ కట్టెందుకు ఏరియాల్ సర్వే రేవంత్ రెడ్డి చేసారు. కర్ణాటక వైపు వెళ్లిండు.. అక్కడ పనులు.. చెక్ డ్యామ్‌లు చూసిండు.. దానితో తెలంగాణ కు ఒరిగిందేమి లేదని బణాకచర్ల గురించి అసలు ముఖ్యమంత్రి మాట్లాడలేదని ఆదిత్యనాథ్ అనే అధికారిని తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ కు తెలంగాణ నీళ్లు తీసుకెళ్లేందుకు కుట్ర చేస్తున్నారని కాలువలు. టన్నెలు.. మోటర్లు.. పంపు హౌస్.. రిసర్వ యర్లు కట్టింది కెసిఆర్ ప్రభుత్వం. వాటీలో కనీసం తట్టేడు మట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్త లేదన్నారు. పాలమూరు ప్రాజెక్ట్ లో 33,500 కోట్ల పని చేసాము... పెండింగ్ బిల్లులు కొన్ని ఇచ్చి మేము పని చేశామని అనడం సరి కాదని ప్రాజెక్ట జాప్యం కావడానికి కారణం కాంగ్రెస్.. కేసులు వేయించారు. న్యాయపరమైన చిక్కులు అన్ని తొలగిం చుకుంటూ ప్రాజెక్టను చివరిదాశకు కెసిఆర్ తీసుకువచ్చారు. రెండున్నర యేండ్లు అయినా కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో కాలువలు తవ్వడం లేదని సొంత జిల్లాకు 20 వేల కోట్లు ప్రతి ఏడాదికి ఇవ్వమని సీఎం రేవంత్ రెడ్డి కాబినెట్‌ను కోరారు. గ్రీన్ ఛానెల్ ద్వారా 5 ఏండ్లలో లక్ష కోట్లు ఇస్తామని మాట తప్పారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు నిధులు విడుదల చేయలేదన్నారు.రేవంత్ రెడ్డి తిట్లు తప్ప ఏం లేదు..



పాదయాత్ర చేస్తామని చెప్పాగానే రెండున్నర యేండ్లకు ప్రాజెక్ట్ సందర్శన చేసిండు. వచ్చి ఎప్పుడు పూర్తి చేస్తారో కూడా చెప్పలేదని విమర్శించారు.నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వనం దుకు యువత .. వడ్లు కొనానందుకు.. కరెంటు ఇవ్వనం దుకు. యూరియా ఇవ్వలేదని రైతులు..పెంచి ఇస్తామని చెప్పిన పెన్షన్ ఇవ్వనందుకు ప్రజలు ఓట్లు వేస్తారా?? ఏ సామాజిక వర్గం కూడా కాంగ్రెస్ పాలన పై సంతృప్తిగా లేరు.. బీఆర్ఎస్ జెండా బారాబర్ తెలంగాణలో ఎగురుతది.. ప్రజలే గెలిపించుకుంటారని ధీమా వ్యక్తం చేశారు పొరపాటునా ఓటు వేస్తె కాంగ్రెస్ మోసం చేసిందని ప్రజలు అనుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో తగిన రీతిలో బుద్ధి చెబుతారని జ్యోషం చెప్పారు. కాంగ్రెస్ నాయకులు పాలమూరు ప్రాజెక్టలో ఏం పనులు చేసారో ప్రజలకు చెప్పాలని సవాలు విసిరారు. కెసిఆర్‌ని తిట్టడం తప్ప సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి.. సంక్షేమం గురించి ఆలోచన చేయడం లేదని తాము ప్రారంభించి నిలిచిన పనులపై సమీక్షా చేసి పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు –

లక్ష్మా రెడ్డి ప్రసంగిస్తు రెండున్నర ఏండ్లు అయినా పాలమూరు ప్రాజెక్ట్ పై ప్రభుత్వం చలనం లేదని.. ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు పాదయాత్ర చేస్తామని ప్రకటన చేయగనే ముఖ్యమంత్రి పర్యటన.. సమీక్షలు.. మంత్రుల పర్యటన ప్రారంభం అయిందని బీఆర్ఎస్ నాయకులు పాదయాత్ర చేస్తారని స్వయానా ముఖ్యమంత్రి సభలో చెప్పారంటే కేవలం మేము పాదయాత్ర చేస్తామని చెప్పినందుకు కదలిక వచ్చిందని

**కేసీఆర్ ను తిట్టడం**
**ప్రభుత్వ ధనాన్ని ఖర్చు చేయడం తప్ప**
**ప్రజలకు లబ్ది లేదు**
**-పాలమూరులో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**
**సీఎం పర్యటనపై ధ్వజం**

ప్రభుత్వం అనుకున్న రీతిలో పాలమూరు పనులు చేయకుంటే పాదయాత్ర ఉంటదని హెచ్చరించారు.మేము ప్రాజెక్ట్ పూర్తి చేస్తే తుది మెరుగులు దిద్దేందుకు ఏడాది పడుతది అంటు న్నారని రైతుల పొలాలు తీసుకుంటుంటే రైతులను రెచ్చ గొట్టి ఇవ్వకుండా చేసారు.. అయినా రైతులను ఒప్పించి భూములు తీసుకున్నామని ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో సీఎం స్పష్టంగా చెప్పలేదన్నారు.ప్రపంచం బ్యాంకు అప్పుకోసం మహబూబ్‌నగర్ చూపించే వారు.. కెసి ఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసాక మహబూబ్‌నగర్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసారని ఉదండాపూర్‌కు రూ. 600 కోట్లు ఖర్చు చేసారని ఉత్తమ్ చేప్పిన మాటల్లో వాస్తవం లేదన్నారు. మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రసంగిస్తూ. సీఎం కేవలం కెసిఆర్‌ని తిట్టడానికి ప్రజాధనం ఖర్చు చేసారు. ప్రాజెక్టల వారీగా ఎంత పని అయింది.. మిగిలిన పనులు ఎప్పుడు చేస్తారో జిల్లా పర్యటనలో చెప్ప లేదని కెసిఆర్ ప్రభుత్వ సమయంలోనే పంట ఎక్కువ పెరి గింది.. కెసిఆర్ సాగు నీరు ఇవ్వడం ద్వారానే సాధ్యం అయిందన్నారు.కృష్ణ నీళ్లు వినియోగం.. పంట కొనుగోళ్లపై శ్వేత పత్రం విడుదల చేయాలని చేశారు.మాజీ ఎంపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు రామ్ మెహన్ రెడ్డి, అంజయ్య, మాజీ కార్పొరేషన్ చైర్మన్‌లు వాల్యా నాయక్, ఇంతియాజ్ ఇసాక్, శ్రీనివాస్ యాదవ్, జడ్పీ మాజీ చైర్మన్ యాదయ్య, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు పాల్గొన్నారు.

## సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు..

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్**



**(సమయం ప్రతినిధి గద్వాల) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామ వార్డు సభల నిర్వహణ, ఎస్ ఐ ఆర్ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాలలో అధికారులు అందరూ పాల్గొంటున్నందున ఈనెల 8వ తేదీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలం దరూ ఇట్టి విషయాన్ని గుర్తించి సోమవారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురి కాకూడదు అని కోరారు. తదుపరి వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వక్ఫ్ బోర్డ్ ఇన్‌స్పెక్టర్



**నల్గొండ, (సమయం ప్రతినిధి):** నల్గొండ జిల్లాలో వక్ఫ్ బోర్డ్ ఇన్‌స్పెక్టర్ షేక్ మహమూద్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కాడు. పెద్దవూర జామా మసీదు ఆస్తి రిజిస్ట్రేషన్ వ్యవ హారంలో అనుకూల నివేదిక ఇచ్చేందుకు ఫిర్యాదు దారుని నుంచి రూ.10,000 లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు శనివారం నిర్వహించిన ట్రాప్‌లో షేక్ మహమూద్‌ను రూ.10,000 లంచం స్వీకరిస్తుండగా రెడ్‌హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం ఆయనను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఏసీబీ అధికారులు నిందితుడిని అరెస్ట్ చేసి నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపర్చినట్లు సమాచారం. షేక్ మహమూద్ గతంలో జహంగీర్ పీర్ దర్గాలో కూడా విధులు నిర్వహించినట్లు తెలిసింది.

## ప్రమాదానికి గురైన మహిళకు చికిత్స

**మానవత్వం చాటుకున్న – జర్నలిస్టులు,**
**మల్దకల్ మండల నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు**



**జోగులాంబ గద్వాల జిల్లా :** మల్దకల్ మండలం అమరవాయి గ్రామానికి చెందిన లక్ష్మన్న,లక్ష్మీ దంపతులు ఇద్దరు కలిసి గట్టు మండలం బలిగెర గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణంలో శనివారం ఉదయం 8:00 గంటల సమయంలో బైక్ పై ప్రయాణం చేస్తూ పెంచికల పాడు,మద్దెల బండ గ్రామ శివారులో బైక్ చక్రంలో లక్ష్మి వయసు 50 సంవత్సరాలు. ఈమె చీరకొంగు చుట్టుకోవడం వల్ల తీవ్ర ప్రమాదానికి గురైయింది.తీవ్ర రక్త స్రావంలో రోదిస్తున్న మహిళ పరిస్థిని చూసిన అదే రోడ్డు మార్గాన గట్టు మండలం కు వెళ్తున్న జర్నలిస్టులు బిజ్వారం కె. పరశురామ్,ఎస్.తిరుమలేష్,మల్దకల్ మండల నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు విష్ణు గమనించి 108 అంబులెన్సు కు సమాచారం ఇచ్చి గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా అస్పత్రికి తరలించేందుకు దగ్గరుండి సహకరించి మానవత్వం చాటుకున్నారు.

## పాలమూరు ప్రాజెక్టుపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలి



**మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి):** పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను ప్రభుత్వం చిత్తశుద్ధితో పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.బీఆర్ఎస్ పాదయాత్ర ప్రకటన చేసిన తర్వాతే ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చారని పేర్కొన్నారు. రెండున్నర సంవత్సరాల కాలాన్ని ప్రభుత్వం వృథా చేసిందని, సీఎం పర్యటనలో ప్రాజెక్టు పనుల పురోగతిపై స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు.పాలమూరు ప్రాజెక్టు కోసం ఐదు రిజర్వాయర్ల నిర్మాణానికి 27 వేల ఎకరాల భూసేకరణను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపారు. భూసేకరణ జరగలేదని కాంగ్రెస్ నాయకులు చెబుతున్న వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధమన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో జిల్లాలో లక్ష ఎకరాలకు కూడా సాగునీరు అందలేదని, బీఆర్ఎస్ హయాంలో ఎనిమిదిన్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందే పరిస్థితి కల్పించామని చెప్పారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును కేసీఆర్ ప్రత్యేక చొరవతో చేపట్టారని, కేసులు, అడ్డంకులు లేకపోయి ఉంటే తమ హయాంలోనే పూర్తి చేసేవాళ్లమని అన్నారు. జిల్లాలో సాగు విస్తీర్ణం పెరిగిందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, అదనపు నీటివనరులు కల్పించకుండా అది ఎలా సాధ్యమైందో చెప్పాలని ప్రశ్నించారు. ప్రాజెక్టు పనులపై మొక్కుబడి సమీక్షలు కాకుండా కార్యాచరణ కనిపించాలని కోరారు. జిల్లా అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రకటించిన నిధులు కూడా పూర్తిస్థాయిలో విడుదల కాలేదని ఆరోపించారు. పాలమూరు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని, లేదంటే ప్రజల ముందు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, డా. సి. లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, అంజయ్య యాదవ్, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వాల్య నాయక్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్

**జీనుకుంట గ్రామ సభలో 80 ఏళ్ల**
**వృద్ధుడి యోగక్షేమాల పై అరా,**
**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



**సమయం ప్రతినిధి నాగర్ కర్నూల్ :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలనే లక్ష్యంతో నిర్వహించిన గ్రామ సభలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మానవీయ కోణాన్ని చాటుకున్నారు. బల్మూరు మండలంలోని జీనుకుంట గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామ సభకు హాజరైన ఆయన గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సభకు హాజరైన 80 ఏళ్ల గోరంట్ల సంజన్న అనే వృద్ధుడిని కలెక్టర్ ప్రత్యేకంగా పలకరించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి, కుటుంబ పరిస్థితులు, ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ సక్రమంగా అందుతున్నదా లేదా అనే వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వృద్ధుడితో ఆప్యాయంగా మాట్లాడిన కలెక్టర్, వయోభారంతో ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి తెలుసుకుని అవసరమైన సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. సంజన్న తన ఆరోగ్య పరిస్థితి, పింఛన్ అందుతున్న విధానం గురించి వివరించగా కలెక్టర్ శ్రద్ధగా విని స్పందించారు. వృద్ధులకు అవసరమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని సూచించారు.గ్రామ సభలో పాల్గొన్న ప్రజలతో కలెక్టర్ ఆత్మీయంగా ముచ్చటిస్తూ గ్రామాభివృద్ధి, తాగునీటి సరఫరా, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై వారి అభిప్రాయాలను సేకరించారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు.గ్రామ సభలో కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ వృద్ధుడితో చూపిన ఆప్యాయత, ప్రజల సంక్షేమంపై ప్రదర్శించిన శ్రద్ధ గ్రామస్తులను ఆకట్టుకుంది. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను నేరుగా విని స్పందించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

సమయం
ఆదివారం 07 జూన్ 2026

# గ్రామాభివృద్ధి సమస్యల పరిష్కారానికి గ్రామసభలే వేదిక





**లాభదాయక పంటల సాగుతో పాటు నీటి వినియోగాన్ని తగ్గించాలి జినుకుంట గ్రామసభలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**సమయం నాగర్ కర్నూల్ ప్రతినిధి :** గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రణాళిక, అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామసభలు కీలక వేదికలుగా నిలుస్తాయని ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. శనివారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని బల్మూరు మండలం జినుకుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ పుష్పలత అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పనపై గ్రామసభలో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....., గ్రామసభల ద్వారా ప్రజలు తమ అవసరాలు, సమస్యలు, అభివృద్ధి సూచనలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రజల చురుకైన భాగస్వామ్యం అవసరమని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామస్థాయిలో రూపొందించే ప్రణాళికలు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని పేర్కొన్న కలెక్టర్, రైతులు సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న లాభదాయక పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.నాగర్ కర్నూల్ జిల్లాలో వరి పంట సాగు ఎక్కువగా జరుగుతుందని, ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేలా జిల్లాలో ఇతర ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా ఉత్పాదకతను పెంచుకోవచ్చని తెలిపారు. పంటల ఎంపికలో మార్కెట్ అవకాశాలు, సాగు వ్యయం, నీటి లభ్యత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని రైతులకు సూచించారు. ముఖ్యంగా వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలైన జొన్న, రాగి, చిరుధాన్యాలు, కూరగాయలు, పండ్లు, ఇతర లాభదాయక పంటలను ఈ సంవత్సరం నుండి మొదలు పెట్టాలని కలెక్టర్ రైతులను కోరారు. నీటి వనరులను దృష్టిలో ఉంచుకొని నేపథ్యంలో ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగు పద్ధతులను రైతులు విస్తృతంగా అవలంబించాలని సూచించారు. భూగర్భ జలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవడంతో పాటు వర్షపు నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు ఇచ్చే పంటల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్య, వైద్యం, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, వ్యవసాయం వంటి రంగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ నెలలో భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో కొనసాగనున్న సర్ SIR ద్వారా నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన అర్హులైన ఏ ఒక్క ఓటు తొలగిపోకుండా, అనరుహులైన ఓట్లు ఏ ఒక్కటి ఓటర్ జాబితాలో ఉండకుండా గ్రామస్తులు చూసుకోవాలని సర్ కార్యక్రమం పై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. నీటి వినియోగం, వర్షపు నీటిని భూగర్భ జలాలు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞను గ్రామసభల్లు కలెక్టర్ గ్రామస్తులు చేశారు. అనంతరం గ్రామసభలో పాల్గొన్న ప్రజల నుంచి పలు వినతులు స్వీకరించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులకు సమస్యల పరిష్కారంపై తగిన ఆదేశాలు జారీ చేశారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రాధాన్యత ఆధారంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీరాములు, డిప్యూటీ సర్పంచ్ పార్వతమ్మ, ఎమ్మార్వో శ్రీకాంత్, ఎంపీడీవో జె.రాఘవులు, ఎంఈఓ గజేంద్ర శ్రీనివాస్, ఎంపిఓ నర్సిరెడ్డి, సిడిపిఓ దమయంతి, పంచాయతీ సెక్రెటరీ నిరంజన్, గ్రామ పాలన అధికారి విజయ్,RI శివరామకృష్ణ గ్రామ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను ద్విచక్ర వాహనంపై వెళ్లి పరిశీలించిన అదనపు కలెక్టర్



**నర్సరీలు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష**

**మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి):** మహబూబ్‌నగర్ మండలంలోని కోట కదిర, పోతన్‌పల్లి, మాచన్‌పల్లి గ్రామాల్లో శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని నర్సరీలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని స్వయంగా తెలుసుకునేందుకు అదనపు కలెక్టర్ ద్విచక్ర వాహనంపై పనుల ప్రదేశాలకు వెళ్లి పరిశీలించారు. పనుల నాణ్యత, కార్మికుల హాజరు, చేపడుతున్న కార్యక్రమాల అమలుపై ఆరా తీశారు. అలాగే నర్సరీల్లో మొక్కల సంరక్షణ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు కావాలని సూచించారు. ఈ పర్యటనలో ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గద్వాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ఉద్యోగి నిర్లక్ష్యం

**ప్రభుత్వ కార్యాలయాల్లో సేవలు ఎలా ఉన్నాయో చెప్పడానికి ఈ ఫోటో ఒక నిదర్శనం.**



**సమయం ప్రతినిధి:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విధుల సమయంలోనే ఒక ఉద్యోగి కుర్చీలో కూర్చొని నిద్రపోతున్న దృశ్యం కనిపించింది. టేబుల్ మీద రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, స్టాంప్ పేపర్లు ఉండగా, ప్రజలు పనుల కోసం వేచి చూస్తున్న సమయంలో ఉద్యోగి నిద్రలోకి జారుకున్నాడు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల కోసం గంటల తరబడి ఎదురుచూసే ప్రజలకు ఇది తీవ్ర ఇబ్బందికరంగా మారింది. "జీతం ప్రజల సొమ్ము, డ్యూటీలో నిద్రా?" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా రిజిస్ట్రార్, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్స్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## జాతీయ కమిటీ పిలుపు తాసిల్దార్‌కు వినతి పత్రం

**(సమయం ప్రతినిధి ఆత్మకూరు) :** AIUKS, జాతీయ కమిటీ పిలుపులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ , రైతు వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఆత్మకూర్ మండల కేంద్రంలో రైతులు ఆందోళన నిర్వహించి ఆత్మకూర్ తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు కే రాజన్న మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం ఆరంభమైన సమయంలో రైతులకు అవసరమైన యూరియాను వ్యవసాయ శాఖ అందించడం లేదన్నారు యూరియా ను ఆన్లైన్లో పొందుపరచడం వల్ల సైట్ రాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పోయారు.ఈ సమస్యను వెంటనే అధిగమించేందుకు వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టాలన్నారురోజురోజుకు వ్యవసాయానికి సంబంధించిన ఉత్పాదకాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ముఖ్యంగా యూరియా, డి ఏ పి ,కాంప్లెక్స్ ధరలను 300,రులు పెరిగింది ఇంకా కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరిగే అవకాశం ఉందని అంటున్నారు ఇప్పటికే విపరీతంగా పెంచినారు.. కానీ కేంద్ర రాష్ట్ర ,ప్రభుత్వలు కనీస మద్దతు ధరలను పెరుగుతున్న పెట్టుబడులను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం చేయడం లేదన్నారు కేంద్ర ప్రభుత్వం 2026 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలు వరికి రూ 72/- లు,మొక్కజొన్న 10/- రూ. లు ,పెసర 12/- రూ. లు టన్ను చెరుకు కు 100 రూపాయలు ఇలా నామమాత్రంగా ప్రకటిస్తూ నిర్ణయం చేసింది.వ్యవసాయ రంగ సంక్షోభానికి ప్రత్యక్షంగా కేంద్ర ప్రభుత్వం కారణ మన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక ,కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్నది. వీటికి వ్యతిరేకంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) , జాతీయ కార్యవర్గం పిలుపుమేరకు జూన్ మొదటివారం మండల కార్యాలయాల ముందు , జూన్ 8 వ తారీకు జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలకు పిలుపు ఇచ్చిందన్నారు. కింద డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆత్మకూర్ తాసిల్దార్ కి సమర్పించాము ఇప్పటికైనా అధికారం లోకి రాక ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిలబెట్టుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నామని ఏఐయుకేఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కే రాజన్న చెప్పారు.పెంచిన , ఋూరియా, కాంప్లెక్స్ ధరలను తగ్గించాలి. . వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు (మీఫా) సమగ్ర ఉత్పత్తి ఖర్చుల ప్రాతిపదికన మీా.స్వామినాథన్ సిఫారసుల మేరకు జ2ం 50% ప్రకారం నిర్ణయం చేయాలి అసమానతలతో కూడుకున్న అమెరికా ,భారత్ వాణిజ్య ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలి. . రైతుల వ్యవసాయ రుణాలు అన్నింటిని మాఫీ చేయాలి.ఈ ధర్నా కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు ప్రసాద్ ఏఐయుకేఎస్ వనపర్తి జిల్లా, సహాయ కార్యదర్శి ఆశన్న,జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు, బాలస్వామి జి రవి ,నరసింహులు చంద్రసేనారెడ్డి వెంకటేష్, మండల నాయకులు మైల రాములు, నారాయణ, ఖాసిం , ఇతర రైతులు పాల్గొన్నారు

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డు సభలు

**ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత: మున్సిపల్ కమిషనర్ ఎం. గిరీష్**

**జడ్చర్ల, (సమయం ప్రతినిధి):** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 12, 13, 23, 24, 25, 26, 27 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ ఎం. గిరీష్ హాజరై ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన వినతులు, ఫిర్యాదులపై స్పందించి సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు అందించాలని ప్రజలకు సూచించారు. వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, పారిశుధ్య పరిస్థితులపై సమీక్ష నిర్వహించి స్థానిక సమస్యలను గుర్తించారు. జడ్చర్లను స్వచ్ఛమైన పట్టణంగా తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ ప్రజలు పారిశుధ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ లక్ష్మన్న, ఆర్వో సలాం, ఆర్ఐ నాగేష్, వార్డు అధికారులు రమేష్, వెంకటప్ప, శ్రావణ్, చిట్యాల శ్రీను, శివశంకర్, శానిటేషన్ ఇన్‌చార్జ్‌లు, ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి

**వనపర్తి, సమయం ప్రతినిధి :** మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు వరి కొనుగోలు ప్రక్రియ, జూన్, 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని లారీలు అన్ని కొనుగోలు కేంద్రాల నుండి వడ్లు తరలింపు కే పెట్టాలని ఆర్టీవో ను ఆదేశించారు. తూకం వేసిన వడ్లు వెనువెంటనే లారీల్లో మిల్లులు, గోదాములకు తరలించాలని ఆదేశించారు. రెండు మూడు రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యేవిధంగా చూడాలని సూచించారు. జూన్ 9వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం వనపర్తి జిల్లాలోని 15 మండలాల మహిళా సమాఖ్యలకు ఇప్పటికే 14 ఆర్టీసీ బస్సులు మంజూరు చేయడం జరిగింది. అన్ని బస్సులు ఆయా మండలాల నుండి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4.00 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని పి.డి డిఆర్డిఒ ఉమాదేవి ను ఆదేశించారు. మహిళలకు మార్గమధ్యంలో భోజనాలు, తాగు నీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ టి. వినోద్ కుమార్, పి.డి డిఆర్డిఒ ఉమాదేవి, జిల్లా కో ఆపరేటివ్ అధికారి బి రాణి, సివిల్ సప్లై సంస్థ మార్కెటింగ్ అధికారి ఆంజనేయులు తదితర అధికారులు పాల్గొన్నారు.




- కాంగ్రెస్ అబద్ధ ప్రచారాలను ప్రజలు నమ్మరు
- మరో ఆరు నెలల తర్వాత అన్ని మేమే చేశాం అనే ప్రమాదం ఉంది మేము చేసిన అభివృద్ధి ఇది
- మీరు చేసిన గొప్ప అభివృద్ధిని చెప్పండి - మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి










# ఓటమి గెలుపుకు తొలిమెట్టు మంత్రి శ్రీహరి ఉద్బోధ









**సమయం ప్రతినిధి హైదరాబాద్:** ఓటమి గెలుపుకు తొలిమెట్టని అన్నారు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. గచ్చిబౌలి లో దాదాపు నెల పైగా సాగిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు వేడుకలకు మంత్రి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.... ఏప్రిల్ 24 నుండి జూన్ 7 వరకు జరిగిన ఈ సమ్మర్ క్యాంపు లో 600 మంది విద్యార్థులు పాల్గొనడం అభినశీదనీయమన్నారు. ప్రతీ సంవత్సరం వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. చిన్న చిన్న సమస్యలకు విద్యార్థులు మానసికంగా కుంగి పోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు క్రీడలు మాత్రమే మానసిక, శారీరక ధ్రుడత్వాన్ని కలగ జేస్తాయని తెలిపారు.ఓటమికి కుంగిపోకుండా మళ్ళీ ఎలా విజయం సాధించాలనే కసి విద్యార్థులకు పెరగాలన్నారు.విద్యార్థులు ఫోన్ లకు అలవాటు పడకుండా మైదానాలకు అలవాటు పడాలని హితబోధ చేశారు.మత్తు వదలి మైదానాలు చేరాలనే నినాదం తో ఈ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలియజేశారు.ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ ద్వారా రాష్ట్రంలో ఉన్న అన్నీ మైదానాలను అభివృద్ధి చేసి మంచి నైపుణ్యం ఉన్న కోచ్ లను నియమించనున్నట్లు మంత్రి తెలిపారు.ఈసారి క్రీడలకు బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించిందని స్పష్టం చేశారు.సీఎం కప్ సెకండ్ ఎడిషన్ లో భాగంగా దాదాపు 3 లక్షల మంది పిల్లలు గ్రామీణ,మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి లో క్రీడలు ఆడారని మంత్రి పేర్కొన్నారు. ఇప్పుడు 3వ ఎడిషన్ లో 5 లక్షల క్రీడాకారులను పాల్గొనేలా చేయడమే ధ్యేయం గా పెట్టుకున్నామని మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు.ఈ సందర్భంగా సమ్మర్ క్యాంపు లో శిక్షణ పొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు తెలంగాణ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎంవీర్ గ్రూప్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా వరి కొనుగోలు ప్రక్రియ




**సమయం నాగర్ కర్నూల్ ప్రతినిధి:** రాష్ట్రంలో వరి కొనుగోలు, సంక్షేమ పథకాల అమలును పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సి.పి.లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీట్-2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోలు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21వ తేదీన జరగనున్న నీట్-2026 పరీక్షకు 24 పట్టణాలలో 208 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 72 వేల 956 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఇందుకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర, జిల్లా సమన్వయ కమిటీలు అందుకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై తక్షణమే స్పందించాలని, వదంతులు వ్యాప్తి కాకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ సంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యా పరీక్ష నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, అభ్యర్థుల తనిఖీ, బందోబస్తు తదితర ఏర్పాట్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 4 వేల 488 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాలలో 13 వేల 577 కోట్ల రూపాయల కనీస మద్దతు ధర జమ చేయడం జరిగిందని, మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు 1 చొప్పున 553 బస్సులను మంజూరు చేయడం జరిగిందని, ఈ బస్సులను జూన్ 9వ తేదీన సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా సమాఖ్య సభ్యులకు లాంఛనంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు, సభకు మహిళా సమాఖ్య సభ్యుల తరలింపుపై ఆయా జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు, ఆర్ టి సి రీజినల్ మేనేజర్లు సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని తెలిపారు. జూన్ 12న రాష్ట్రంలోని పాఠశాలల పునః ప్రారంభానికి విద్యార్థులకు అందజేయవలసిన యూనిఫామ్ లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ హాజరై,మాట్లాడుతూ . జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వర్షాల దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, రవాణా సంబంధిత ఏర్పాట్లు చేయడం జరిగిందని, తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. తొమ్మిదో తేదీకి మహిళల తరలింపు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలోని ఈనెల 12వ తేదీ నుండి ప్రారంభం కనుగొన్న పాఠశాలల పునః ప్రారంభానికి పకడ్బందీ ఏర్పాటు చేస్తామని పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. వర్షాకాలంలో తీసుకుని జాగ్రత్తల పట్ల కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అమరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చిన్న ఓబులేసు ,, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నరసింహారావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాజేందర్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ ఆరేనాను ప్రారంభించిన మంత్రి శ్రీహరి



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఏరోసిటీ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో స్పోర్ట్స్ అరేనా ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా క్రీడా, పాడి పరిశ్రమాభి వృద్ధి, పశు సంవర్ధక, మత్స్య, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హాజరయ్యారు. స్కూల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్, సింథటిక్ రన్నింగ్ ట్రాక్, ఫుట్బాల్ కోర్టును మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ మల్క కొమురయ్యలు పాల్గొన్నారు.

# జూన్ 09న పోలీసు వాహనాల పాత విడిభాగాల బహిరంగ వేలం

**వ్యాపారులు, ఆసక్తిగల కొనుగోలుదారులకు సువర్ణావకాశం**
**పాత టైర్లు, బ్యాటరీలు, వాహన విడిభాగాల విక్రయంలో పాల్గొనాలి.**
**వేలం పారదర్శకంగా నిర్వహిస్తాం**
**ఎం.టి.ఓ., ఆర్.ఐ. శ్రీనివాస్**

వనపర్తి, : జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు వాహనాలకు సంబంధించిన పాత టైర్లు, బ్యాటరీలు మరియు ఇతర వాహన విడిభాగాల బహిరంగ వేలం ఈ నెల 09-06-2026 తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా పోలీసు వాహనాల అధికారి (మీూ), రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి లిసునిత రెడ్డి, ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయం సమీపంలోని జిల్లా సాయుధ దళ పోలీసు కార్యాలయ మైదానంలో ఈ బహిరంగ వేలం నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించే ఈ వేలంలో ఆసక్తి గల వ్యాపారులు, కొనుగోలుదారులు పాల్గొని అందుబాటులో ఉన్న పాత టైర్లు, బ్యాటరీలు మరియు ఇతర వాహన విడిభాగాలను ముందుగా పరిశీలించి వేలం పాటలో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ వేలం ద్వారా పోలీసు శాఖ వినియోగంలో లేని వస్తువులను కొనుగోలు చేసుకునే అవకాశం లభిస్తుందని, ఆసక్తిగల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేలానికి సంబంధించిన పూర్తి వివరాలు, షరతులు, నిబంధనలు మరియు ఇతర సమాచారానికి జిల్లా సాయుధ దళ పోలీసు కార్యాలయాన్ని ఫోన్ నంబర్లు: 8712670604, 9949167450 సంప్రదించవచ్చని తెలిపారు.




OWNED, PRINTED AND PUBLISHED BY KARNAM BHASKAR RAO, PRINTED AT SHREYA SREE PRINTERS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST., T.S. PUBLISHED AT SREEJA SREE PUBLICATONS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST, T.S, RNI NO: APTEL/2012/47246 EDITOR : KARNAM BHASKAR RAO, Ph: 08542-222814, Cell: 9848997085